కొత్తమలుపు

"వెరీగుడ్" అన్నారు ఇంద్రప్రసాద్. కాయితాల చప్పుడు ఆగింది. తలెత్తి చూశాను. నావూహా నిజం! నిర్మాత చౌదరీ, ఆయనగారి మిత్రుడూ ఆశ్చర్యంగా చూస్తున్నారు ఇంద్రప్రసాద్ గారివైపు.

ఇంద్రప్రసాద్‌గారినోటమ్మట గుడ్ అన్నముక్క రావటమే గగనసదృశం అని ప్రతీతి. కొమ్ములు తిరిగిన రచయితలు సైతం, తమ సంభాషణలు వినిపించి ఇంద్రప్రసాద్ గారి నుంచి భేష్ అనిపించుకోవాలని తహతహలాడతార్ట. అలాటిది నాబోటి సరికొత్త రచయిత రాసిన కథ వింటూ 'వెరీగుడ్' అని ఆయన అనటం పరిశ్రమకో సంచలన వార్తే. ఇంద్రప్రసాద్‌గారు దర్శకత్వానికి అంగీకరించటమే చిత్రానికి సగం బలమైతే, ఆయనకి 'వెరీగుడ్' స్క్రిప్టు దొరకటం చిత్ర రజతోత్సవానికి నాంది అన్నది పరిశ్రమ నానుడి. అందుకే చౌదరిగారు, ఆయన మిత్రుడూ ఆశ్చర్యపడ్డది ఆవెనక ఆనంద పరవశులయిందీనూ.

వాళ్లనలా వుంచితే ముందు నా రొట్టె తేనెలో పడ్డట్టే. నేను రాసిన మొట్టమొదటి నవలయిది. సినిమాని దృష్టిలో పెట్టుకు రాసిందికాదు. సీరియల్‌గా పత్రికలో వస్తున్నరోజుల్లో పాఠకులు మాత్రం నవల్ని పొగడ్డంతోపాటు, సినిమాగా రావాలనీ ఆకాంక్షిస్తూ ఉత్తరాలు రాశారు. ఆముక్క ఎవరు చౌదరిగారి చెవిన వేశారోగానీ- సినిమాప్రపంచానికి బొత్తిగా సంబంధంలేని నాకు ఓ శుభోదయాన ఉత్తరం వచ్చింది. ఆయన దగ్గర్నుంచి- మద్రాసుకి వచ్చి తనని కలిస్తే, నానవల్ని సినిమాకి కొనే విషయం మాట్లాడతామని.

విపరీతంగా ఆశ్చర్యపడి, తేరుకున్నాను, వెంటనే ఆఫీసుకి వారం రోజుల శలవు పడేసి రైలెక్కాను.

మద్రాసు చేరుకుంటూనే ఓ హోటల్లో దిగి, కాస్త రిఫ్రెష్ అయి చౌదరి గారికి ఫోను చేశాను, 'ఆఫీసుకి వచ్చెయ్యండ'న్నాడాయన.

నేవెళ్లే సరికే ఇంద్రప్రసాద్‌గారూ, చౌదరిగారూ కూర్చునివున్నారు. పరిచయాలయ్యాయి. నానవల్ని ఇంద్రప్రసాద్‌గారు చదవనేలేదట టూకీగా కధ మాత్రం విన్నార్ట 'ఎలిమెంటు బాగుంది ఒకే' అన్నార్ట. ఇప్పుడు, నవల్లో ముఖ్య సన్నివేశాలు నేనుచదువుతుంటే వినటం ప్రారంభించారు, మధ్యలో ఆయన పాస్‌చేసిన కామెంట్ "వెరీగుడ్."

"సంభాషణలు కూడా పట్టుగానే ఉన్నాయి, మనసినిమాకికూడా యీయన చేత మాటలు రాయించేస్తే?" ఇంద్రప్రసాద్‌గారు నావైపు నవ్వుతూ చూస్తూ అన్నారు.

'మీఇష్టం.మీకంత గురి కుదిర్తే ఇహ అడ్డేముందీ" అన్నారు చౌదరిగారు నవ్వుతూ,

దాంతో నా మకాం మద్రాసులో వారం, పదిరోజులకి స్థిరపడింది, ప్రతిరోజూ ఆఫీసులో కధమీద చర్చలు సన్నివేశాల వివరణ. నాకధకి ఇంద్రప్రసాద్‌గారు అక్కడక్కడ సూచిస్తున్న మార్పులు వింటుంటే నాకు సిగ్గేస్తోంది

శ్రీ ఆంజనేయ చరిత్ర

(శ్రీ పరాశర సంహిత)

హనుమద్భక్తులకు, ఉపాసకులకు, హనుమన్మంత్ర విషయమై పరిశోధన చేయదలచిన వారలకు అత్యంత సులభ శైలిలో ఒక్క తెలుగుభాషలోనే వెలువడిన శ్రీ పరాశర మహర్షిచే అందించబడిన "శ్రీ ఆంజనేయ చరిత్ర" 80 భాగములు 7 పుస్తకములుగా వెలువడినది.

7 పుస్తకముల ధర రు : 30/-

ముందుగా రు. 30/-లు ఎం.ఒ. ద్వారా పంపిన వారికి పోస్టేజికి వి.పి.పి. పెట్టబడును.

శ్రీ హనుమంతుని గూర్చి పూర్తి వివరములు తెలుసుకొనుటకు, మంత్ర. తంత్ర శాస్త్రము తెలుసుకొనుటకు ఈ ఒక్క గ్రంథమే అనేక విషయములను వివరించ గలదు.

వివరములకు :

శ్రీ హనుమత్సేవాసమితి

కావూరివారివీధి, సత్యనారాయణపురం, విజయవాడ - 520 011

అటువంటి మంచి ఆలోచనలు నాకే రానందుకు.

వారం రోజుల్లో కథ ఓకాలిక్కి వచ్చింది ఆరోజు ఇంద్రప్రసాద్‌గారి చిత్రమేదో షూటింగ్ జరుగుతుంటే స్టూడియోకి వెళ్ళాను, అక్కడే.... అక్కడే కనపడింది శ్రీమాలి. అదిగో సరిగ్గా అక్కడే మొదలయింది ఈకథ ఇంత వరకూ చెప్పింది కేవలం నాసొద

o o o

ఆమె శ్రీమాలే నని నిశ్చయించు కోవటానికే పావుగంట పట్టింది నాకు, పోలిక తెలుస్తూనేవున్నా, అంతకి ముందు ఆమెను అక్కడ వూహించ నైనా వూహించకపోవటంతో ఆయుని ఆమెగా అంగీకరించటానికి నామన సంత త్వరగా ఒప్పుకోలేదు. తర్వాతి షాట్ కంటిన్యూ కాపటంతో ఇంద్ర ప్రసాద్‌గారు బిజీగావున్నారు. అది గమనించి నేను శ్రీమాలిని అనుసరించి ఫ్లోర్‌దాటి బయటకు వచ్చాను. "శ్రీ మాలీ" పిలిచాను, కొరడాదెబ్బ పడి నట్టు వెనక్కి తిరిగింది శ్రీమాలి. నన్ను చూడగానే ఉలిక్కిపడింది. ఉలికి పాటుని కప్పిపుచ్చుకుంటూ అంది.

"నాపేరు శ్రీమాలికాదు. లలిత"

ఈసారి కొరడాదెబ్బ నామీద పడ్డట్టయింది ఉలిక్కిపడటం నావంత యింది, శ్రీమాలి పోలికలు ఇంత స్పష్టంగా కన్పిస్తుండగా కాదంటుం దేమిటి?

"లలిత," అస్పష్టంగా ఉచ్చరించాను ఆపేరు. "మీది శంఖవరం కాదూ?"

"కాదు జిగురపల్లి" చటుక్కున తలతిప్పుకుని, విసవిసా నడిచి వెళ్ళ పోయింది ఆమె....అదే నడక ...నాకు తెలుసు.

"శ్రీ.... లలితా"

ఆమె వెనక్కి తిరగటంలోనే అయి ష్టత వ్యక్తమయింది కానీ నేను వూరు కోదల్చుకోలేదు.

"నువ్వు శ్రీమాలివే. నాకు తెల్సు. ఫీల్డులోకి వచ్చాక వూరుమార్చుకున్నా వేమో కానీ పేరు కూడా మార్చుకోవా ల్సిన అవసరమేమిటో నాకర్థంకావటం లేదు నువ్వు నిజంగా నన్ను గుర్తు పట్టలేదూ? తీవ్రంగా అడిగాను,

"గుర్తుపట్టటానికి నేను మిమ్మల్ని ఎప్పుడైనా చూస్తేనా?"

"ఎప్పుడు చూళ్ళేదూ? నువ్వు కాశీ పతి గారమ్మాయివి కాదూ? బావా అంటూ నన్నూ, అత్తయ్యా అంటూ మా అమ్మనీ చుట్టుకు తిరిగిన శ్రీ మాలివికాదూ?"

"కాదు, మీరు పొరబడుతున్నారు"

ఆమె వెనక్కి తిరిగి వెళ్ళిపోయింది. నేను ఆశ్చర్యంతో అలాగే నిలబడి పోయాను,

o o o

రాత్రి కంటిమీద కునుకులేదు. ఎయిర్ కూల్ గది చల్లగా వుంది. ఫోం పరుపు మెత్తగావుంది, కడుపులో చోటు చేసుకున్న భావం మత్తెక్కిస్తూవుంది. అయితేనేం కంటిమీద కునుకురాలేదు!

హఠాత్తుగా కనిపించి మానుతున్న మనోగాయాన్ని రేపినది శ్రీమాతే!

నేను నిక్కర్లలోంచి పాంట్లలోకి మారుతూ, అద్దం కళ్లముందు పెట్టుకుని, కళ్లు పత్తికాయల్లా చేసుకుని మీసాలకోసం వెతుక్కునే వయసులో మాయింటి పక్కన దిగారు బాలరాజుగారు. బాలరాజుగారు బడిపంతులుద్యోగం చేసేవారు ఆ ఉద్యోగం మా బళ్లోనే కావటం, ఆయన హయ్యరు ఫారాలకే

లెక్కల మాష్టారు కావటం అయినందు నేను భయంతో చచ్చిపోవటానికి గల రెండు ముఖ్యకారణాలు. పాంటు తొడుక్కుని, శిష్టాచారం చదువుతున్న వాళ్ళని కూడా ఆయన వంగదీసి వీపు మీద గుద్దులుగుద్దేవాడు. తొమ్మిది యింటూ ఏడు ఎంతా అని ఎవరైనా గబుక్కున అడిగినా సరే- కంగారుపడే నేను లెక్కలపేరు చెప్తేనాలు, మైలు దూరం పారిపోయేవాణ్ణి. అందుకే పక్కయిల్లే అయినా ఎప్పుడూ గడప దాటి వాళ్ల ముంగిట్లో అడుగు పెట్టి ఎరగను (గోడ మీంచి దొంగచాటుగా జామకాయలు కోసుకు తినేవాడి నన్నది వేరేవిషయం)

అయితే మానాన్న లెక్కలమేష్టారూ కాదు- శ్రీమాలికి లెక్కలంటే భయమూ లేదు గనక ఆమె మాత్రం బడినించి రావటంతోనే ప్రతిరోజూ పరిగెత్తుకుంటూ మాయింటికి వచ్చేసేది. మా అమ్మని అత్తా అనేది నన్నుబావా అనేది. ఏడేళ్లపిల్లే అయినా ఎంతో చురుగ్గా వుండేది- విశాలమయిన కళ్లని చక్రాల్లాతిప్పుతూ కబుర్లు చెప్పేది. ఇద్దరం కల్సి మా దొడ్లో ఆడుకునే వాళ్లం ఆమెతో కల్సి నేను తొక్కుడు బిళ్ళ ఆడేవాణ్ణి- నాతోకల్సి ఆమె కోతి కొమ్మచ్చి ఆడేది

నేను ఎస్సెల్సీ పాసై మా వూళ్లో లేని కాలేజీ చదువు కోసం పొరుగూరు చేరుకోవటంతో శ్రీమాలికి, నాకీ దూరం కాక తప్పలేదు. శలవుల్లో యింటికి వెళ్లినా తొక్కుడు బిళ్ళలూ కోతికొమ్మచ్చులూ ఆడే వయసు చెట్టెక్కయ్యటం మూలాన శ్రీమాలితో ఆడే అవకాశాలు మిగల్లేదు అవయసుకి అనుగలిగే ఆట ఒక్కటే- ప్రేమాట. నేను చదువుతున్నది మగాళ్ళ కాలేజీలో గనక శ్రీమాలికి పోటీగా నామనసు (కాలేజీ)లో ఎవరూ లేరు

నేను సెకండియర్ డిగ్రీలో వుండగా శ్రీమాలి రూపులో విచిత్రమయిన మార్పులు రావటం మొదలయింది. వేసవి శలవుల్లో వచ్చినప్పుడు నన్ను నేను నిగ్రహించుకోలేక ఆమె వెంటపడటం మొదలుపెట్టాను. ఏదో ఓనెపం మీద ఆమెను తాకటం. చేయి పట్టుకు నొక్కటం, భుజంమీద చెయ్యి వేయటం చేసేవాణ్ణి ఆమె చూసీచూడనట్టు వూరుకునేది

ఫైనలియరంతా నామనసు మనసులో లేదు శ్రీమాలి గుండెల్లో చిక్కుకుపోయి వుంది నాలుగురోజులు శలవొస్తే చాలు వెళ్లి మావూళ్లో వాలేవాణ్ణి. శ్రీమాలిని చూడటంతోనూ, చిలిపి చేష్టలు చేయటంతోనూ నన్ను నేను తృప్తిపరుచుకుని, శలవుల్ని గడిపి వెనక్కితిరిగి వచ్చేవాణ్ని

అశని పాతం లాటి వార్త ఫైనలియర్ పరీక్షలు రాసివచ్చిన రోజు తెలి

పింది- బాలరాజుగారు చనిపోయారు. ఊరికే కాదు గుండె పోటుతో గుండె పోటు ఊరికే రాలేదు శ్రీమాలి మావూరి పెద్దకాపు కొడుకు శ్రీధర్‌తో లేచిపోయిందన్న వార్త ఆయనకి తెలియటంతోనే వచ్చిందట డాక్టరొచ్చే వ్యవధికూడా లేకుండానే ఆయన పోయినాట్ట కర్మకాండ పూర్తికాగానే ఆయన భార్యని పుట్టింటి వారు తీసుకెళ్ళిపోయారు. పక్కిల్లు- గత శలవులకి నేనొచ్చినపుడు కూడా విరగబూసిన మామిడి చెట్టులా నిండుగా నన్ను పూరిస్తూ గలగల లాడుతూ శ్రీమాలి తిరిగిన పక్కఇల్లు- ఇవాళ మసిలే మనిషంటూ లేక శ్మశానంలా కనిపించింది.

నాకు తల తిరిగినంత పనయింది. ఎంత ఘోరంజరిగిపోయింది....శ్రీమలి శ్రీమాలి.... శ్రీధర్‌తో లేచిపోయిందా ఎందుకంతా పనిచేసింది? ఆమె మీద నేనెన్ని ఆశలు పెట్టుకున్నాను. తను నామీద ఆశలు పెంచుకోలేదా? మరి ఎందుకు తనకంత చనువిచ్చింది?

నాకు పిచ్చెత్తింది. ఎవరికి ఏమని చెప్పుకునేందుకు వీలులేని బాధ! ఒక లేచిపోయినదానికోసం అహరహం ఘోషిస్తున్నానని ఎవరిలోనన్నా నవు

బాధారహిత ప్రకృతిసిద్ధమైన ఆరోగ్యము మీదే!

స్త్రీల బాధలు ప్రత్యేకమైనవి

లోధ్ర

75 సంవత్సరములకు పైగా సుఖజీవనమునకు లోధ్ర టానిక్‌ను వాడిన స్త్రీలు ఎందరో!

ఉచిత వైద్య సలహాకు క్రింద వ్రాయబడిన విలాసమునకు కూపన్‌ను పూర్తిచేసి మీ జాబుతో పంపండి.

పేరు: ______

విలాసము: ______

______ PIN ______

కేసరి కుటీరం (ప్రైవేట్) లిమిటెడ్ రాయపేట, మద్రాసు-14

తారు హేళన చేస్తారు తప్ప సాను భూతి ఎలా చూపిస్తారు. నా అదృష్టమో దురదృష్టమో మా నాన్నగారికి స్టేషన్ మాస్టర్‌గా ప్రమోషన్ రావటం, ఆ పల్లెటూరునుంచి మరో పెద్దపట్నానికి ట్రాన్స్ఫర్ కావటమూ, సరిగ్గా అప్పుడే జరిగాయి. దాంతో నా మనసుకి దూర మైపోయింది శ్రీమలి.... క్రమంగా.... క్రమక్రమంగా.

శ్రీమాలిని శ్రీధర్ సవ్యంగా ఏలు తున్నాడా? లేకపోతే శ్రీమాలి భవిష్యత్తు ఏమయింది? ఆమె ఇప్పుడు ఎక్కడ వుంది?

ఈ జవాబు దొరకని ప్రశ్నలు ప్రశ్న లుగానే మిగిలిపోయాయి నాకు. మళ్ళా జన్మలో ఆ వూరివేపు వెళ్ళే అవకాశం నాకు రాకపోవటంతో?

పదేళ్ళకిందటిమాట. ఇన్నేళ్ళకిమళ్ళా కనిపించింది శ్రీమాలి.

అయితే సినిమాల్లో ఎక్స్ట్రా వేషా లేస్తోందన్నమాట. మరి ఆ పెద్దికాపు కొడుకు ఏమైనట్లు? కథ మామూలేనా? మోజు తేరిన వెంటనే అతను శ్రీమాలిని యీ జనారణ్యంలో యీ మాయమయ జగంలో వదిలేసి వెళ్ళిపోయాడా?

శ్రీమాలిని తనని నిజంగానే గుర్తు పట్టలేదా? గుర్తుపట్టకుండా ఎలా వుంటుంది? ఇంపాసిబుల్! అలా నటి స్తోందంతే! తనని ఎదుర్కోనేందుకు మొహం చెల్లటం లేదన్నమాట. సహ జమేగా.

వరసగా రెండు రోజులు గడిచిపో యాయి శ్రీమాలి నాకు మళ్ళీ కనిపిం చలేదు. ఆమెను గురించి ఎవరినైనా ఎంక్వైరీ చేద్దామనిపిస్తోంది. మళ్ళీ-వాళ్ళు ఏమనుకుంటారోనన్న శంక

అసలెందుకు నాలో యీ కలవరం? ఆమె నాకుకనిపించకపోతేనేం? శ్రీమాలి కనిపించకుండా పోయాక దాదాపు రెండు మూడేళ్ళదాక నా మనసు ఆమె గురించి ఆలోచిస్తూనే వుండేది. పరి పి స్తూనే వుంచేది. కానీ, ఆమెను గురిం ఆలోచనలు వెనుక బడి కూడా మూడేళ్ళు దాటుతోంది. గాయం మచ్చగా మారి పోయింది.

మళ్ళా ఇదేమిటి? అనుకోనివిధంగా ఆమె కనిపించగానే మళ్లీ నా మనసులో యీ అలజడి ఏమిటి? ప్రేమ అన్న అర్థం వర్తిస్తుందా యీ అలజడికి! నే నింకా శ్రీమాలిని ప్రేమిస్తూనే వున్నానా?

తనని కాదని మరోవ్యక్తితో లేచి పోయిన మనిషిని ఇంకా తను ప్రేమిస్తు న్నాడా? ప్రేమ గుడ్డిదే కాక సిగ్గులేనిది కూడానా?

కాదేమో- శ్రీమాలి భర్తతో కాపు రంచేసుకుంటూనాన్న కంటపడితే నాలో ఈ అలజడి కలుగకపోయేదేమో. సిని మాల్లో ఏక్స్ట్రా వేషాలేసుకుంటూ

పొట్టపోసుకుంటోందంటే ఆమె ఏ పరిస్థితుల్లో వుందో తేలిగ్గా వూహించుకోవచ్చు ఆ స్థితిలో వున్నందు వల్లనే నాకామె మీద జాలి కలిగిందేమో. అయితే నాలోని కలవరం జాలివల్లకలిగిందేమో. ప్రేమ వల్లకాదా?

ద్వైదీభావంతో బుర్ర తిరిగిపోతుందేతప్ప ఏ నిర్ణయానికి రాలేకపోయాను.

మద్రాసు వచ్చినపని పూర్తయిపోయింది.

"కంగ్రాట్యులేషన్స్ మిస్టర్. కొత్తవాడివయిన చక్కగా రాశావు ఈ సినిమా సక్సెస్ అయితే సగం కారణం నువ్వే అవుతావు" అన్నారు ఇంద్ర ప్రసాదుగారు. నాకు గాలిలో తేలిపోతున్నట్టుంది

"అదంతా మీ అభిమానం సార్. నిజానికి మీ చిత్రం ఏది హిట్టయినా అందుకు కారణం నిస్సందేహంగా మీ దర్శకత్వ ప్రతిభే అవుతుంది" అన్నాను "వినయం భూషణమే గానీ- ఆత్మవిశ్వాసం తోడుగా నున్నప్పుడే అది భాసిస్తుందోయ్." ఇంద్ర ప్రసాద్‌గారి మాటల్లో మెప్పుదలతో పాటుగా మందలింపు కూడా ధ్వనించిందేమో మౌనంగా ఊరికుండి పోయాను.

రేపు ఉదయం ఫ్లయిట్‌కి నాకు టికెట్ బుక్ చేయించి ఇచ్చారు పారితోషికం కూడా ముట్టచెప్పేశారు. సినిమావాళ్ళ గురించి ఏన్నో కధలు విన్న నాకు ఆ కథలన్నీ అబద్ధమో- లేక ఇది ఇంద్ర ప్రసాదుగారి ప్రభావమో అర్థం కాలేదు. ఏదేమైతేనేం, నా అదృష్టం బావుంది.

ఆనందంగా ఆయన దగ్గర సెలవు తీసుకున్నాను కార్లో ఎక్కి కూర్చున్నాను. కారు స్టూడియో ఆవరణ దాటుతుండగా దూరంగా చెట్లకింద కనిపించింది - శ్రీమాలిని. వెంట మరో నలుగురు- ఎక్స్‌ట్రా వాటోలు యువతులూ మరో మగ వ్యక్తి కనిపించారు. కారు ఆపించాను. దిగి వాళ్ల వయిపు నడిచాను.

శ్రీమాలి నన్ను చూస్తూనే మొహం తిప్పేసుకుంది. నేను ఊరుకోదలచుకోలేదు.

"శ్రీమాలి, నేను రేపుదయమే వెళ్లి పోతున్నాను. ఇప్పుడు కూడా నువ్వు నాతో రావడానికి సిద్ధపడకపోతే మళ్ళానేను నీకు కనిపించే అవకాశం ఇప్పట్లో రాకపోవచ్చు. పశ్చాత్తాపపడతావు ఆ తర్వాత" సీరియస్‌గా చెప్పాను.

శ్రీ మాలి ఏం మాట్లాడలేదు ఆ మగతను, అతణ్ణి ఎక్స్ట్రా ఆర్టిస్టుల సప్లయర్‌గా గుర్తించాను .... ముందుకి వచ్చాడు, నాల్రోజుల క్రితం ప్రొడక్షన్ మేనేజరుతో మాట్లాడుతూ కనిపించాడు

"ఏమిటి సార్ ఏమిటి కథ?" అన్నాడు,

అతణ్ణి చూడగానే నా బుర్రలో ఏదో మెరుపు మెరిసింది అతన్ని దూరంగా తీసికెళ్ళి మాట్లాడాను.

"ప్రస్తుతం అర్జెంటు పనేమయినా వుందా?"

"లేదు సార్, చెప్పండి"

"నాతోపాటు లాడ్జికి రాగలవా?"

"అలాగే సార్ ఒక్క నిముషం"- అతను వాళ్ళకేసి వెళ్ళాడు. ఏదో మాట్లాడి మళ్ళా నా దగ్గరికి వచ్చాడు. కార్లో ఎక్కించుకొని లాడ్జికి తీసుకువెళ్ళాను

శ్రీమాలిని గురించి ప్రశ్నించాను. తను నాలుగేళ్ళుగా ఇక్కడే వుంటోంది కాని, అంతకు ముందు సంగతి అతనికి తెలీదుట. వెంట ఎవరూ లేరని చెప్పాడు. అతని బ్రోకరేజిలోనే చిల్లర మల్లర వేషాలు వేస్తుందిట.

ఆమెకీ నాకు మధ్య ఉన్న సాని హిత్యాన్నంతా వివరించాను.

"నా ముందు తను శ్రీమాలికానని దబాయిస్తుంది. నువ్వు నిజం కనుక్కోవాలి" అన్నాను.

ఈ ఏక్స్ట్రాలందరికీ ఇలాంటి కథ ఒకటి వుంటుంది సార్. వాళ్లు యిక్కడికి వచ్చాక అవన్నీ మర్చిపోయి బతకటము నేర్చుకుంటారు వాళ్ళనలా బతకనివ్వటమే మంచిది, ఇంకా ఏం మంచి జరగాలని వాళ్ళకీ పాత జ్ఞాపకాలు గుర్తుచేసి బాధపెట్టాలి చెప్పండి?"

నేనేం జవాబు చెప్పాలో అర్థం కాలేదు.

"ఇప్పుడు మీ శ్రీమాలిని నేను నిలదీసి నిజం వొప్పిస్తాను దానివల్ల ఆమెకేం ఒరుగుతుంది? మీకేం లాభం కలుగుతుంది? ఆమె యిప్పుడు వెన్నకి వెళ్తే ఆమె తల్లిగాని మేనమామలు గానీ ఆమెని చేరదీస్తారా? పోనీ.... మీరామెని యిప్పుడు పెళ్లి చేసుకుంటారా- యీ స్థితిలో చూశాక కూడా ? ....

చెప్పండి సార్ చేసుకుంటా నంటే చెప్పండి ఆమెని ఉద్ధరించదలుచుకుంటే చెప్పండి నేను నిజాన్ని విచారించి ఆమె ఎందుకు మీకు మోహం చాటేస్తుందో తేలుస్తాను."

ఆవేశంగా మాట్లాడాడు అతను నాకు ఒక్కసారిగా పట్టుదల వచ్చేసింది.

"తప్పకుండా పెళ్లిచేసుకుంటాను. ఇప్పటికింకా నాకు పెళ్లికాలేదు, శ్రీమాలి సిద్ధపడితే నాకేం అభ్యంతరంలేదు. నాచిన్ననాటి నేస్తం ఇలా అయిపోవటం నాకు చాలా బాధగావుంది, ఆమె మనసులో కూడా నేనంటే విరుద్ధభావం ఏమీ వుండివుండక పోవచ్చు. కేవలం గిల్టీగా ఫీలవ్వ బట్టి నాముందు నన్ను గుర్తించనట్టు నటిస్తోంది.

చెప్పు, నువ్వేసాయం చెయ్యగలవా

సూటిగా అడిగాను. ఎక్స్ట్రాల బతుకులు చాలా మటుకు యీ సప్లయర్ల చేతుల్లోనే వుంటాయని నాకు తెలుసు,

అతను అయిదు నిముషాల సేపు టూంబాయ్ తెచ్చిన కాఫీసిప్ చేస్తూ ఏం మాట్లాడలేదు, చివరికి అన్నాడు.

"ఈరోజుల్లో కూడా మీలాటివాళ్ళు వున్నారంటే నాకు చాలా ఆశ్చర్యంగా



వుందిసార్. చేతులెత్తి దణ్ణంపెట్టాలని పిస్తోంది. దేవుడింకా మనుషుల్లో గూడు కట్టుకు నివసిస్తున్నాడు.

ఏమైనాసరే- మీకోసం నేను కష్ట పడతాను. లలితతో మాట్లాతాను, ఒప్పించటానికి ప్రయత్నిస్తాను. ఆమె తన జీవితంలోకి అదృష్టాన్ని ఆహ్వానించే పక్షంలో యీసాయంత్రమే మీదగ్గరకు పంపిస్తాను లేదా- దాని ఖర్మానికి దాన్ని వదిలేయండి. నన్ను మనస్ఫూర్తిగా క్షమించండి."

రెండు చేతులూ జోడిస్తూ మాటాడా డతను.

"ఏం ఫర్వాలేదోయ్- నువ్వేం చేస్తావ్? నీ ప్రయత్నం నువ్ చేయ్. ఫలితాన్ని దేవుడికి వదిలేద్దాం" అన్నాను

అతను మళ్లీ నమస్కారం చేసి వెళ్లి పోయాడు.

నాలో టెన్షన్ ప్రారంభమయింది, ఆమె ఏమంటుంది?

o o o

రాత్రి ఎనిమిది గంటలు దాటు తుండగా బజర్ మోగింది, వచ్చింది శ్రీమాలి తలుపుతెరిచి. ఆమెని చూడ గానే నన్ను ఆశ్చర్యం ఆనందం కుదిపే శాయి.

"వచ్చావా శ్రీమాలీ- వస్తావో రావో నని కిందు మీదవుతూ కూర్చున్నాను. వెల్‌కం.." గబగబ అన్నాను.

ఆమె మౌనంగా ఒకడుగు లోపలికి వేసింది,

"రా. కూర్చో.., ఏం తీసుకుంటావ్ కాఫియా, కూల్డ్రింకా?" ఆమెమాట్లాడ లేదు,

"మాట్లాడు లలితా" ప్రేమగా ఆమెని చూస్తూ అన్నాను,

"లలితని కాదు నన్ను క్షమించు రాజూ.." అంతవరకూ పెదాలు బిగ బట్టుకు కూర్చున్న ఆమె ఒక్కసారిగా భోరుమంది.

ఊహించని యీ పరిణామానికి నేను ఉక్కిరిబిక్కిరయ్యాను.

"ఏడవకు శ్రీ ఏడవకు, ఏం ముంచుకు పోయిందని ఏడుస్తావ్?" ఆమెని ఓదార్చటానికి ప్రయత్నించాను,

"ఏడవనీ రాజూ, ఏడిస్తేగానీ నా గుండె బరువు తగ్గదు, నా పాపం ఎంత ఏడ్చినా ప్రక్షాళితంకాదు," ఏడుస్తూనే జవాబిచ్చింది,

"ఏమయిందసలు? శ్రీధర్ ఏమ య్యాడు?" కాసేపటికి ఆమె ఏడుపు ఆపాక అడిగాను,

"ఇప్పుడు నన్నేం ప్రశ్నించొద్దు రాజా. నెమ్మదిమీద అన్నీ నీకే తెలుస్తాయి. అంతగా నన్నిలా ప్రశ్నించి ఆ భయంకర జ్ఞాపకాల సుడిగుండాల్లోకి మళ్ళీ నెట్టకు. చేయూతనిచ్చి ఒడ్డెక్కించే ప్రయత్నంలో మళ్ళీ వెనక్కి తిప్పి నేను దాటివచ్చిన ఆ లోయల్ని చూపించకు. కళ్ళుతిరిగి, కాలుజారి నేను మళ్ళీ అందులోకే తుళ్ళి పడిపోతాను," అంది.

బజర్ నొక్కి బాయ్‌ని పిలిచాను ఇద్దరికే డిన్నరికి ఆర్డరిచ్చాను.

లేచి వెళ్ళి మొహం కడుక్కుని డ్రస్ మార్చుకో-ప్రాణం కాస్త రిఫ్రెష్ అవు. డిన్నర్ తీసుకుంటే ఎటన్నా బయటకు వెళ్దాం," అన్నాను.

ఆమె భారంగా లేచి, తనతో తెచ్చుకున్న సూట్‌కేసులోంచి చీరె తీసుకుని బాత్‌రూంలోకి వెళ్ళింది. పదినిముషాల అనంతరం బయటకు వచ్చిన శ్రీమాలి దర్శనం నాకు ఆశ్చర్యాన్ని కలిగించింది. అంతకుముందు కళ్ళకాటుక కరిగేలా ఎదటివాడి గుండెలు కరిగేలా తన స్వంతగుండెలు కమిలేలాఏడ్చిన మనిషి ఈమేనా అని అనుమానం మొలకెత్తేలా మంచు కడిగిన మల్లెపువ్వులా దర్శనమిచ్చింది.

ఇద్దరం కబుర్లతో భోజనం ముగించాం.

"రేపుదయం ఫ్లైట్‌కి టికెట్ వుంది నాకు. అది కాన్సిల్ చేసేసుకుంటాను. ఇద్దరం రేపురాత్రికి బయల్దేరి ట్రెయిన్లో వెళ్ళిపోదాం." అన్నాను. ఆమె అంగీకారంగా తలూపటం నన్ను హిమాలయ శిఖరపు అంచుల్లో నిలబెట్టింది.

"ఏదేనా సెకండ్ షోకి వెళ్దాం" అన్నాను, ఆమె నవ్వుకుంది.

సినిమా చూసివచ్చేసరికి ఒంటిగంట పుతోంది.

నాలుగేళ్లుగా నాలో నివురుగప్పుకు ఆరటానికి సిద్ధంగా వున్న శ్రీమాలిమీద ప్రేమంతా ఆర్తాతి రగిలి ఒక్కసారి భగ్గున మండింది. ఆ మంటలవేడికి నాతనువూ మనసూ కరిగి, వరద వెల్లువగాపారి ఆమెని ముంచెత్తాయి

o o o

విండోగ్లాస్‌లోంచి మీదికి పడుతున్న ఎండ చురచుర లాడిస్తుంటే. నిద్రమెలకువొచ్చింది. కళ్లుతెరిచి చూశాను. ఆరున్నర కావస్తోంది. బద్ధకంగా పక్కకి చూశాను. శ్రీమాలి అప్పటికే లేచింది.

"ఎంతయినా ఆడవాళ్లు ఆడవాళ్లే. పగలూ రాత్రీ మగవాడితో సమంగా కష్టపడ్డా తెల్లవారకముందే లేచి స్నానాదికాలు కానివ్వందే తోచదు."

అనుకుంటూ నవ్వుకున్నాను. బాత్రూం వైపే దృష్టి వుంచా, పులు కడిగిన ముత్యంలా బయటికి రాబోయే శ్రీమాలి దర్శనం కోసం చూస్తూ.

అయిదు. పది....పావుగంటదాటినా ఆమె బయటికి రాలేదు. ఈ లోగా నాలో ఓ చిలిపి ఆలోచన తలెత్తింది. లేచి. స్టూలుని బాత్రూం తలుపుదగ్గరగా వేసుకుని, వెంటిలేటర్లోంచి లోపలికి తొంగి చూసి విభ్రాంతుణ్ణయ్యాను లోపలి దృశ్యానికి.

బాత్రూంలో....నా కా బో యే శ్రీమతి....లేదు.

ఉలిక్కిపడి కిందకిగెంతాను బాత్‌రూం గడియ బయటి నుంచే వేసివుంది నన్ను వెక్కిరించింది ఆ మాత్రం ముందుగానే గమనించనందుకు నన్ను నేనే తిట్టుకుంటూ చుట్టూ చూశాను.

నా గదిలో శ్రీమాలి సూట్‌కేసుగానీ, విడిచిన చీరెగానీ, మరే ఆనవాలు గానీ లేవు.

గబగబ గది అంతా వెదికాను డ్రెసింగ్ మిర్రర్ ముందు పౌడర్ టిన్ కింద వుంది ఆ కాయితం-

"డియర్ కవిరాజా,

ఖర్చంతా కలంలోకి నింపి కాయితాల మీదికి దింపేస్తుండబట్టేనేమో నీ బుర్ర శూన్యంతో నిండిపోయింది

నేను శ్రీమాలిని కాదన్నాను. నువ్వు నమ్మలేదు. నేను నిజం చెప్తే నువ్వు నమ్మలేదు. ఆబద్ధమాడగానే ఆనందంగా నమ్మేశావ్.

నీ కథ విన్నప్రొడ్యూసరుకి గొప్ప అయిడియా వచ్చింది.

సినిమాల్లో కాదు-యీ కవిగాడి జీవితంలో కాసేపు నటించు. లాభం.... సగం" అన్నాడు.

అందుకే రాత్రంతా నేను శ్రీమాలిగా అవతార మెత్తింది.

తెల్లవారుతోంది. ఈ నేన చాలించి వెళ్ళిపోతున్నాను.

మొత్తం డబ్బు తీసుకోలేదులే. రెండొందలు వదిలేసి వెళ్తున్నా. విమానం టికెట్ వుండనే వుందిగా. నో నో ప్రాబ్లం ఫర్ యు.

ఈ విషయం రచ్చ చేసుకోకుండా గప్ చిప్‌గా వెళ్ళిపో.

మెమెలానూ తెగించిన వాళ్ళం. ఏ భయం, సిగ్గూలేవు మాకు ఎటొచ్చీ కొత్తగా ఫీల్డులోకి వస్తున్నవాడివి. అదృష్టం బావుంటే నిలదొక్కుకోవలిసిన వాడివి. మొదటిసారే కంగు తిన్నావని తెలిస్తే నలుగుర్లో చులకనయిపోతావ్. నువ్వు నిజం చెప్పినా ఎవరూ నమ్మరు. 'కథ బావుంది. మంచి సినిమాకి పనికొస్తుంది.' అంటారంతే.

ఓ ఎక్స్‌ట్రా అర్ధరాత్రివేళ నీగదికి రావటాన్ని, ఎవరేనా "ఆ ఎక్స్‌ట్రా అర్ధరాత్రివేళ నీ గది కెందుకొచ్చింది" అనడుగుతారు. నువ్వు చెప్పే నిజం ఎవరూ నమ్మరు కథగా సినిమాకి పనికొస్తుందంటేగానీ-నిజం మాత్రం కాదు అనేస్తారు.

అంచేత.... అటువంటి ప్రయత్నాల ద్వారా నవ్వులపాలు కాబోకు.

మొదటి సినిమా పారితోషికం నాకు బహుమతి ఇచ్చాననుకో థ్యాంక్స్.

వెళ్ళొస్తా. మళ్ళీ ఎవర్నిచూసి శ్రీమాలి అని భ్రమ పడకు.

ఐనా, చివరిగా ఒక్కమాట-అ శ్రీమాలి ఎవరోగానీ అదో ఎక్స్‌ట్రా"

ఉత్తరం చివర్న సంతకం కూడా లేదు.

పిచ్చెత్తింది నాకు, నిన్న ప్రొడ్యూసర్ గారు ప్రామ్ప్ట్‌గా పారితోషికాన్ని ద్రవ్యరూపంలో సమర్పించుకున్నందుకు సంతోషించాను. ఇప్పుడు విచారిస్తున్నాను. మరేం చేయను.

అవతల ఫ్లయిట్ టయిమైపోతోంది. నోరుమూసుకుని సామాను తయారు చేసాగా